


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 14 ఏప్రిల్ 2024 9 పేజీలు



# కల్తీ ఆహారంపై చర్యలేవి..?

❖ జోరుగా వెలుస్తున్న హెూటల్లు, బిర్యాని సెంటర్లు..
❖ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు..
❖ ఆహారంలో కల్తీ నిత్యం రోగాలతో కుస్తీ...
❖ పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు



**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ పట్టణం టిఫిన్ సెంటర్లకు బకెట్ బిర్యానీలకు మండి బిర్యానీలకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అడ్డాగా మారింది. అనేక ఫుడ్ కోర్ట్ సెంటర్లు రోడ్ల వెంబడి జోరందుకున్నాయి. ఆహార కల్తీలతో ప్రజలకు అనేక రుగ్మతలు వచ్చి ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. ఫ్యాషన్ వాహనాల నుండి వెలువడే విషవాయువులు ఊపిరి ఆడకుండా చేస్తుంటే మరోపక్క ఫుడ్ సెంటర్లు కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పట్టణంలోనే అత్యంత కీలకంగా హెూటల్ వ్యాపారం (మిగతా 2లో)





# ఇండియా పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) కప్ బీజేపీదే

- రాష్ట్రంలోనూ టీపీఎల్(తెలంగాణ పొలిటికల్ లీగ్) స్టార్టయ్యింది
- కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ కూడా దొరకడం లేదు
- బీఆర్ఎస్ టీం సభ్యులున్నా... నిరాశ, నిస్పృహల్లో ఉన్నరు
- 17 సీట్లను గెలిచి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నం

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"ఐపీఎల్ క్రికెట్ మాదిరిగానే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తోంది. ఒకవైపు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ టీం బరిలో దిగింది. మరోవైపు ఐఎన్డీ కూటమి పేరుతో గుంట నక్కల పార్టీలన్నీ టీంగా బరిలో ఉన్నయ్... ఆ కూటమి టీంను చిత్తుగా ఓడించి 400ల స్థానాలతో కేంద్రంలో మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి హ్యాట్రిక్ కొట్టబోతున్నరు..."అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని (మిగతా 2లో)

# తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం

- టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురండి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, (మిగతా 2లో)



# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి...?

- పట్టణంలో జోరుగా అక్రమ నిర్మాణాలు
- భారీగా మున్సిపాలిటీకి ఆర్థిక నష్టం
- ఫిర్యాదు దారుల చిట్టా బహిర్గతం
- అక్రమ నిర్మాణాలు.. సక్రమం ఎలా అయ్యాయి
- చక్రం తిప్పుతుంది ఎవరు?

**సూర్య మెట్‌పల్లి**

పనేంటి.? నీకెంత..? నాకెంత.? అనే డైలాగ్ ఒక సూపర్ హిట్ సినిమాలో పాపులర్ డైలాగ్.. ఈ డైలాగు హీరో చెప్తుంటే ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు... నిజంగా సమాజంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయా.? అనుకుంటూ థ్రిల్ ఫీలయ్యారు. కానీ కళ్ళముందు యదార్థంగా జరుగుతుంటే చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. సినిమాను తలపిస్తున్న ఈ ఘటనలు మెట్‌పల్లి పట్టణ మున్సిపాలిటీలో గోచరిస్తున్నాయి. మెట్‌పల్లి మున్సిపల్ కేంద్రంగా చేపడుతున్న నిర్మాణాలతో మున్సిపాలిటీకి భారీ ఆర్థిక నష్టం కలుగుతుం దని ప్రజలు ఆందోళన చేసిన పట్టించుకునే నాథుడే లేదని విమర్శలు ఉన్నాయి. నాయకు లకు వత్తాసు పలుకుతూ (మిగతా 2లో)





# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి...?

**(మొదటి పేజి తరువాయి)**

అధికారులు మౌనం వహించడం వల్లే మున్సిపాలిటీకి రూ.కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, ఉన్నతాధికారులు సైతం చర్యలు తీసుకోకపోవ డంతో అవినీతికి ఆద్యం పోసినట్లుగా పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. పట్టణ పరిధిలో నామ మాత్రం గా భవన ఫీజులు మున్సిపాలిటీకి చెల్లించి ఇష్టా నుసారంగా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది పట్టణంలో గత సంవత్సర కాలంగా టౌన్ ప్లానింగ్ అధికారి విధుల్లో పూర్తి స్థాయిలో లేక పోవడంతో నూతన నిర్మాణాలు ఇష్టానుసారంగా కొనసాగుతూ వచ్చాయి. మెట్‌పల్లి పట్టణం లో 26 వార్డులు ఉంటే ప్రతి వార్డులో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతూనే ఉంది. ఈ అక్రమ నిర్మాణాల గురించి అధికారులకు పిర్యాదు లు అందిన వాటివైపు కన్నెత్తి కూడా చూడడం లేదని అంటున్నారు. ఎవరైనా పిర్యాదు చేస్తే సంబంధిత అధికారులు అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులకు వాటి వివరాలు తెలియజేస్తూ వారికి సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గతంలో మొక్కుబడిగానే టౌన్ ప్లానింగ్ అధికారి విధులు**

నిర్మాణదారులు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల నిర్మాణం చేపడితే తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి నామమాత్రంగా కూల్చి వేస్తున్నట్లు ఫోటోలు తీసుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చేవారని, గతంలో పట్టణంలో అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఇదే తంతు. కొనసాగుతుండేదని ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ పని చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ లు బదిలీ కావడంతో సంవత్సరం క్రితం ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ అధికారిని మాత్రమే నియమించింది. ఈ అధికారి మూడు రోజులు మెట్‌పల్లి లో, మూడు రోజులు నిజామాబాద్ లో విధులు నిర్వహిస్తుండడంతో పట్టణంలో చేపట్టే నిర్మాణాలపై సరైన తనిఖీలు లేవు. గతంలో ఇక్కడ పని చేసిన కమిషనర్ అక్రమ కట్టడాల నియంత్రణకు తనదైన శైలిలో కృషి చేసిన నూతనంగా విధుల్లో చేరిన కమిషనర్ మోహన్ అక్రమ కట్టడాల పై వస్తున్న ఫిర్యాదులను పట్టించుకోవడం లేదని అంటున్నా రు. నూతనంగా విధుల్లో చేరిన కమిషనర్ పని తీరువల్ల పట్టణంలో చేపడుతున్న పలు నిర్మాణాల తీరు మారుతుందో లేదో వేచి చూడాల్సిందే.

**...ఫిర్యాదు దారుల చిట్టా బహిర్గతం..**

ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని బాధ్యతగల ప్రజలు అధికారులకు సమాచారం ఇస్తే వారి వివరాలను బహిర్గతం చేయడమే కాకుండా వారికి నిర్మాణదారులకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పైగా కొందరు విలేకరుల పేరు చెప్పి అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటూ పలుకుబడి ఉపయోగించి నాయకుల అండదండలతో అధికారుల జేబులు నింపుతూ అక్రమ నిర్మాణాలకు తెరలేపతున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

**అక్రమ నిర్మాణాలు..సక్రమం ఎలా అయ్యాయి..**

నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో గతంలో అక్రమ నిర్మాణాలు చేపడితే.. అధికారులు సంబంధిత నిర్మాణాలు కూల్చి వేసి మరల నిర్మాణాలకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారని.? నాడు అక్రమ నిర్మాణాలు అయితే.. నేడు అవి సక్రమం ఎలా అయ్యాయని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**చక్రం తిప్పుతుంది ఎవరు.?**

మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు కలుగుతున్నాయి. పట్టణంలో ఎక్కడ నిర్మాణం మొదలు పెట్టిన అధికార పార్టీకి చెందిన చోట మోటా లీడర్లు. కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత నిర్మాణదారుల నుండి లక్షల్లో డబ్బు డిమాండ్ చేస్తూ అధికారుల చేతులు తడుపుతూ నిర్మాణాన్ని బట్టి రేట్లు ఫిక్స్ చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి.

# ఇండియా పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) కప్ బీజేపీదే

**(మొదటి పేజి తరువాయి)**

రాజశ్రీ గార్డెన్ లో శనివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో 'బూత్ విజయ సంకల్ప్ అభియాన్' సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు.. పార్లమెంట్ ఎన్నికలను క్రికెట్ తో పోలుస్తూ... హాట్ కామెంట్స్ చేశారు.ఆయన మాట్లాడుతూ దేశంలో మాదిరిగానే రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. "కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నాతోసహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగినం. అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ గుంట నక్కల టీంలు బరిలో దిగినయ్. వేర్వేరుగా బీజేపీని ఓడించడం సాధ్యం కాదని.. చీకటి ఒప్పందాలతో ఆ రెండు పార్టీలు ఒక్కటైనయ్... అయినప్పటికీ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నాం.. మోదీకి గిఫ్ట్ ఇవ్వబోతున్నాం"అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా ఎవరూ కొనేనాథుడే లేరన్నారు. తాలు, తరుగు పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులను మోసం చేస్తే మిల్లర్ల, వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం.... వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ లైసెన్స్ ను కూడా ప్రజలు రద్దు చేయబోతున్నారని అన్నారు.. ఇంత పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలను చూస్తే జోష్ వస్తోంది. నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. అందులో భాగంగానే నన్ను అప్రదిష్టపాల్జేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారు.. వాళ్లెన్ని కుట్రలు చేసినా జనం పట్టించుకోరనీ అన్నారు.నేను ఇవన్నీ మాట్లాడు తుంటే... ఇక్కడున్న మంత్రి (పొన్నం ప్రభాకర్) అడ్డగోలుగా మాట్లాడుతున్నడు.. బండి సంజయ్ ఏం చేసిండు. శ్వేత పత్రం ప్రకటించాలని అంటున్నడు... నేను చేసిన అభివృద్ధిపై బుకలెట్ ముద్రించి ఇంటింటికీ పంపించిన... అయినా మాట్లాడుతున్నడంటే ఏమనాలే... కరీంనగర్ ప్రజలు ఆశీర్వదించి నన్ను ఎంపీగా గెలిపిస్తే... కేసీఆర్ రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్రమంతా తిరిగి ప్రజల పక్షాన పోరాడిన. ఇయాళ కేసీఆర్ ప్రభుత్వం ఓడిపోయిందంటే... అది బీజేపీ చేసిన పోరాటాల ఘనతే... నా గుండెలో స్టంట్ ఉన్నా రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళల పక్షాన ఉద్యమాలు చేసిన. 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచిన. నేను నిరుద్యోలు, ఉద్యోగుల పక్షాన కొట్లాడితే నాపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా ఏనాడూ భయపడలేదని అన్నారు.బీజేపీని గెలిపించకపోతే.. హిందూ ధర్మ రక్షణ కోసం పోరాడే వాళ్లే ఉండరనే విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే... అట్లాంటప్పుడు కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేస్తే మురిగిపోయినట్లే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది చేసింది బీజేపీయే కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది... కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు రక్షణగా నేనుంటా... మిమ్ముల్ని కంటికి రెప్పలా కాపాడు కుంటా....మోదీ మళ్లీ ప్రధాని కాకపోతే ఈ దేశం పరిస్థితి ఎట్లా ఉందో ఒక్కసారి ఆలోచించండి ఓటేయాలని కోరుతున్నా....మీరు కరీంనగర్ ఎంపీగా గెలిపిస్తే... మోదీకి నా ఓటేసి ప్రధానిని మళ్లీ చేసుకుందాం... కార్యకర్తలంతా ఈ విషయాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి బీజేపీని అత్యధికంగా గెలిపించి కరీంనగర్ దమ్ము చూపాలని కోరుతున్నానని అన్నారు.

# తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం

**(మొదటి పేజి తరువాయి)**

బద్దిపెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది.. ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు.. ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది.. అన్ని సౌకర్యాలు కల్పించారా.. అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా సెంటర్ల ఇన్చార్జులు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన తగిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మల్కాపూర్ లో కొనుగోలు కేంద్రం వద్ద విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ప్యాడీ క్లీనర్, తాగునీటి వసతి, షెడ్డును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్, ఆర్ఐ అరుణ్, పలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఆహారంపై చర్యలేవి...?

**(మొదటి పేజి తరువాయి)**



కొనసాగుతుంది. అందరికీ కావలసింది తిండే కనుక పట్టణంలో దాదాపు వందల సంఖ్యలో హోటల్ ఉన్నాయి. రోజుకు వేలాదిమంది వారికి ఇష్టమైనది తింటూనే ఉంటున్నారు. కానీ ఆహారంలో కల్తీ నిత్యం రోగాలతో ప్రజలు కుస్తీ పడుతుంటే ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు తూ తూ మంత్రంగా చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. పరోక్షంగా ప్రజల చావులకు కారణమవుతున్నారు. ఫుడ్ సేఫ్టీ నాణ్యత అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోవడంతో కల్తీ దందా ఉగ్రరూపం దాల్చి రాజ్యమేలుతుందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం కన్నా హోటల్ నిర్వాహకుల సంపాదనే మిన్నగా చూస్తున్నారు. కల్తీకి కాదేది అనర్హం అన్నట్లుగా చిన్నారులు తాగే పాలు తినే చాక్లెట్ల వరకు కల్తీ అధికమైంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయకపోవడంతో పాడైపోయిన కుల్లిన మాంసంతో వండిన భోజన పదార్థాలను వడ్డిస్తున్నారు.పర్యవేక్షణ అధికారులు ఉన్న ప్రయోజనం సున్నా అనే చందంగా అధికారుల పనితీరు ఉందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యమైన మంచి నూనెలు వాడడం లేదు. వాడిందే పలుసార్లు వాడిన అడిగే నాధుడే లేడని, బిర్యానీలో ఆకర్షించే రంగులను వాడుతున్నారని, నూడిల్స్ రుచిగా ఉండేలా కొన్ని రసాయనిక పదార్థాలు కలుపుతున్నారని ప్రతి ఆహార పదార్థాలలో కల్తీ చేసి అమ్ముతూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. కల్తీ ఆహారం తిని వందల మంది రోగాల బారిన పడుతుంటే పర్యవేక్షణ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని ప్రజలు అంటున్నారు. మార్కెట్లో పలు రకాల చిరుతిండ్ల ప్యాకెట్లను తయారుచేసి అమ్మాలంటే ఫుడ్ సేఫ్టీ మరియు నాణ్యత అధికారుల నుండి ప్రత్యేకమైనటువంటి అనుమతులను పొందాలి కానీ కొందరు అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా చిరు ఆహారం పదార్థాలను తయారు చేస్తు, విచ్చలవిడిగా అమ్మి కల్తీలతో జనంను పల్టీలు కొట్టిస్తున్నారు. బయట తయారుచేసిన ఆహారం తింటే చాలా రోగాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నప్పటికీ చాలామంది ఆర్డర్ పెట్టి ఇంటికి తెప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టణంలో తనిఖీలు నిర్వహించి ప్రజలకు హోటల్ నిర్వాహకులు నాన్యమైన ఆహార పదార్థాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రమాదకరమని తెలిసిన ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేస్తున్న, వాడిన నూనెలు మళ్ళీ వాడడంతో కడుపు నొప్పి. వాంతులు. విరేచనాలు. బరువు పెరగడం. అజీర్ణం. బిపి. మధు మోహం. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని నిపుణులు చెప్తున్నారు. టీ మరియు. కూరలు పార్సెల్ కవర్లలో వాడడం ప్రమాదకరమని అనేక అధ్యయనాలు వెల్లడించినందున రాష్ట్ర సర్కార్ దీనిపై దృష్టి పెట్టి కవర్ల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు కోరుతున్నారు.

## ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

**- ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష....**

ఫుడ్ సెంటర్లు ఫాస్ట్ ఫుడ్స్ సెంటర్లు రెస్టారెంట్లు హోటళ్లపై నిరంతరం పర్యవేక్షిస్తున్నాం ఇప్పటివరకు కల్తీ కి పాల్పడ్డ వారిని కోర్టులో హాజరు పరిచి జరిమాణాలు కూడా విధించడం జరిగిందని. ఎప్పుడైనా ఎక్కడైనా ఫుడ్డు కల్తీ విషయంలో మా దృష్టికి వచ్చినట్టయితే వెంటనే మాకు సమాచారం అందిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు

# వడ్డీ వ్యాపారుల ఇళ్లలో పోలీస్ ల ఆకస్మిక దాడులు

**సూర్య, రాయికల్**

జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు రాయికల్ పట్టణం మరియు వివిధ గ్రామాల లో అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న పలు వ్యక్తుల షాపులు,ఇండ్లలో తనిఖీలు నిర్వహించినట్లు రాయికల్ ఎస్సై అజయ్ గౌడ్ తెలిపారు.ఈ క్రమంలో ఇటిక్యాల కి చెందిన శ్రీనివాస్ వద్ద నుండి సుమారు 18 లక్షల 22 ప్రామిసర్ నోట్లు,అలాగే అల్లీపూర్ కి చెందిన రాజు వద్ద నుండి సుమారు లక్షా 85 వేల విలువ గల 2 ప్రామిసరీ నోట్లు జప్తు చేసి,వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శ్రీపాద విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద విగ్రహానికి నరేందర్రెడ్డి ,ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులం నివాళులు అర్పిస్తున్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్గా ,ఐదుసార్లు శాసనసభ్యులుగా, అజాతశత్రువుగా అందరి మన్ననలను పొంది, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి అని, తండ్రి ఆశయాలను తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు నెరవేరుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ, అభివృద్ధి విషయంలో ఒక మంథని ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశాడని, ప్రజా సమస్యల మీద అందరికీ అందుబాటులో ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న శ్రీధర్ బాబు పలు పదవులను చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచినారని, శ్రీపాద రావుని ఆదర్శంగా తీసుకొని మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా ఉన్న శ్రీపాద రావు ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని స్నేహశీలి, మృదుభాషి గా పేరున్న శ్రీపాద తనయుడు శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తు, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమాలలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్ హైమద్, కామ్రెడ్డి రాంరెడ్డి, దన్నా సింగ్, కమరుద్దీన్, కుర్ర పోచయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ బారి, దండి రవీందర్, నెల్లి నరేష్, దీకొండ శేఖర్, పోరండ్ల రమేష్, గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, సలీముద్దీన్, రోళ్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, కొట్టే ప్రభాకర్, జనగామ సతీష్ రావు, లైక్ ,మాదాసు శ్రీనివాస్, షహిన్షా, ఎజ్రా, గడప అజయ్, మంద మహేష్, గన్ను మహేందర్ రెడ్డి, స్వప్న శ్రీ, సిరికొండ శివప్రసాద్, దిండిగాల మధు ,మూల జైపాల్, ఖాన్ పెల్లి కీర్తి కుమార్,, నదీమ్, బాసెట్టి కిషన్ ,మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, జ్యోతి రెడ్డి, ఉరడి లత ,పర్వత మల్లేశం, శ్రీరాముల రమేష్, ఆసిఫ్, అక్బర్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలి

### -AIAYS మండల అధ్యక్షులు పారునంది జలపతి

**సూర్య తిమ్మాపూర్**

ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి బహుజనుల ఆశాజ్యోతి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆల్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి తిమ్మాపూర్ మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన నుండి అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు, మేధావులు,దళిత బహుజన నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అందరూ మా ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

## విభజన హామీలు నెరవేర్చనీ బిజెపినీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి

### -కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్

**సూర్య తిమ్మాపూర్**



గత పది సంవత్సరాలుగా పరిపాలన చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం బిజెపి నరేంద్ర మోడీ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన విదేశాలు తిరగడానికి సరిపోతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కరీంనగర్లో బండి సంజయ్ ఎంపీగా గెలిచి ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయలేదని మళ్లీ పార్లమెంటు సభ్యునిగా కరీంనగర్ నుండి పోటీ చేస్తున్నారని అభివృద్ధి చేయనీ బండి సంజయ్ గకి ప్రజలు ఎట్లా ఓట్లు వేస్తారని , పది ఏళ్లలో ఏం ప్రగతి సాధించారని ఇప్పటికైనా ప్రజలు గమనించాలని కేంద్రంలో నరేంద్ర మోడీ చేసింది ఏం లేదని వెంటనే ప్రజలు ఆలోచించి ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేసి తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలను గెలిపించాలని ప్రజలకు ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. 14 తారీఖున విభజన హామీలను నెరవేర్చని బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొనాలని కోరారు.

## ఏండ్లు మారిన రైతుల గోస మారదా.....?

### - యువరైతు హరీష్ వర్మ అప్పని ఆవేదన

**సూర్య, వీణవంక**



వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించారని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎక్కడ కూడా ఒక గింజ కొనుగోలు చేయలేదని, ఓ పక్క వాతావరణ శాఖ వర్షం సూచనలు ఉన్నాయని రైతులను తొందర పడుతుంటే, పండించిన పంటను ఎలా అమ్మాలో తెలియక తికమక పడుతున్నారని యువరైతు హరీష్ వర్మ అప్పని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా మిల్లర్ల యజమాన్యాలు వడ్ల కొనుగోలు ప్రారంభించి రూ. 1800 క్వింటాల్ చొప్పున పచ్చి వడ్ల కింద లెక్క కడుతూ ఒక ట్రాక్టర్ ట్రిప్పులోడ్ కి 25 నుండి 30 కిలోలు కట్టింగ్ చేస్తూ, నూటికి రూపాయి చొప్పున క్యాష్ కటింగ్ చేస్తూ రైతులను తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని అన్నారు. పండించిన పంటకు బోనస్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ దాని ఉసే లేదని, ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతుల గోస మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బోనస్ ఇస్తానని మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని, రైతు దేశంగా కొనియాడే భారత దేశంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపిని గద్దె దించాలని, దీనికి రైతులంతా ఏకం కావాలని కోరారు.

## చలివేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

మండలంలోని కొత్తపేట గ్రామంలో జెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జి రెడ్డి మహేందర్ రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రం గ్రామ ప్రజల కోసం ,వేసవికాలంలో గ్రామంలో ప్రజల దాహం తీర్చే అందుకు, శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ అందుబాటులో ఉండే వినోద్ కుమార్‌ను గెలిపించండి

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావంతుడు, న్యాయవాది కరీంనగర్ పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని, ఎన్నికల్లో అతడిని గెలిపించాలని కోరుతూ శనివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన బంధువులు ప్రచారాలు నిర్వహించారు. వినోద్ కుమార్ వియ్యంకుడు డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల రావు స్కూల్స్, కాలేజెస్ కరస్పాండెంట్స్ తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి వినోద్ కుమార్ అని, గతంలో ఆయన ఎంపీగా ఉన్న సమయంలో తెలంగాణ సమస్యలపై పార్లమెంట్ లో ప్రభుత్వాన్ని నిలదీశారని అన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్ర సమస్యలపై ప్రశ్నించే వినోద్ కుమార్ ను గెలిపించడం వల్ల కరీంనగర్ పార్లమెంట్ తో పాటు రాష్ట్రానికి మేలు జరుగుతుందని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం ఆయనను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల కరస్పాండెంట్లు ముచ్చ నారాయణ రెడ్డి, కోరం సంజీవ రెడ్డి, సుంకిశాల సంతోష్ రావు, బి. రాజ్ కుమార్, పి. కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, పి. విజయపాల్ రెడ్డి, ఎం. ప్రసాద్, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌కు తరలిన బిజెపి నాయకులు

**సూర్య, హుజురాబాద్**



కరీంనగర్లో జరగనున్న పార్లమెంట్ స్థాయి బూత్ విజయ సంకల్ప అభియాన్ కోసం హుజురాబాద్ నుండి శనివారం బిజెపి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, బూత్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో జరిగిన ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

**సూర్య తిమ్మాపూర్**



శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ లో గల శ్రీ చైతన్య డిఫెన్స్ , స్పోర్ట్స్ అకాడమిలో పారామిలిటరీ (ss(-GD), డిఫెన్స్ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు ఉచిత మెడికల్ క్యాంప్ లో భాగంగా దాదాపు 18 రకాల వైద్య పరిక్షలు నిర్వహించడం జరిగింది. దానిలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ నుండి 192 మంది అభ్యర్థులు పాల్గొని అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్స్,అకాడమి ఫిజికల్ టీమ్ మెంబర్స్ నుండి తగిన సలహాలు తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కెకె డెంటల్ స్పెషాలిటీ హాస్పిటల్,కేశవ ఈయెన్టీ హాస్పిటల్,శరత్ విజన్ హాస్పిటల్ వారు పాల్గొని వారి సేవలందించారు. ఈకార్యక్రమానికి ఈ కార్యక్రమంలో ఆ చైతన్య విద్యాసంస్థల డీన్ జగన్మోహన్ రెడ్డి,AGM □శీనివాస్, డిఫెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్యాం సుందర్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎం ఆకస్మిక మృతిపై ఆర్బిఎస్‌కే సంతాపం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆర్ బి ఎస్ కే దేవరకొండలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎండి. ఆసియా బేగం బ్రెయిన్ స్ట్రోక్ తో ఆకస్మిక మరణంపై తెలంగాణ ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వలబోజు మోహన్ రావు అధ్యక్షుడు డాక్టర్ గుండా రవీందర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు.. . మృతురాలు ఆసియా బేగం కుటుంబానికి ప్రభుత్వం తరపున పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆర్బిఎస్కే లో పనిచేసే ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని గత ఎనిమిదేళ్ల నుండి కోరుచున్నా, గత ప్రభుత్వంస్పందించలేదన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వమైన ఆర్.బి.ఎస్.కె ప్రధాన సమస్యలను పరిష్కరిం చాలన్నారు.

# జగిత్యాలలో బిపి మండల్ 42 వ వర్ధంతి వేడుకలు

**సూర్య జగిత్యాల**

బిసి ల రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని జగిత్యాల జిల్లా గౌడ్ర కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుక రాజు అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గౌడ్ర కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ 42 వ వర్ధంతి , గౌడ్ర కాపర్ల సంక్షేమ సంఘం నాలుగో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్క రాజు మాట్లాడుతూ భారతదేశంలో అమల వుతున్న బీసీ రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని అతని చరిత్రను గత ప్రభుత్వాలు విస్మరించడం జరిగిందని విమర్శించారు. రానున్న రోజుల్లో బీపీ మండల్ చరిత్రను వెలికి తీసి ప్రతి



మండల కేంద్రంలో బీపీ మండల్ విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

బీపీ మండల్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. బీపీ మండల్ యాదవ కులంలో జన్మించి కేంద్ర స్థాయిలో ప్రభుత్వంపై పోరాటం చేసే స్థాయికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయం లోపల సఫలీకృతమయ్యాడని రాజు పేర్కొన్నారు. 40 సిఫార్సులతో కూడిన ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. అందులో కొన్ని మాత్రమే ఇప్పుడు అమలవుతు న్నాయని తెలిపారు సమాజం అతని ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో అతని సిఫార్సులు అమలు చేసే విధంగా ప్రభుత్వ పెద్దలతో చర్చించి అమలు దిశగా ప్రయత్నం చేస్తామని రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు లచ్చన్న, తొట్ల లక్ష్మీరాజం, జక్కుల తిరుపతి, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చిన బిజెపిని ఓడిద్దాం

**సూర్య- కోరుట్ల**



కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకు వచ్చిన బిజెపి పార్టీని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడిద్దామని వామ పక్ష నాయకులు పిలుపుని చ్చారు. శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 14 ఆదివారం రాష్ట్ర సదస్సు పిలుపుమేరకు ఉదయం 10 గంటలకు సి ప్రభాకర్ భవన్లో జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు. భారత ప్రజలకు శాంతి భద్రత రాజ్యాంగం రక్షణగా ఉందని రాజ్యాంగాన్ని రద్దుకు బిజెపి ,ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నదని ప్రజా సమస్యల సదస్సును నిర్వహించి బిజెపినిపార్లమెంటు ఎన్నికల్లో ఓడించి ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యవక్తులుగా సిపిఎం నాయకులు మహమ్మద్ అబ్బాస్ ,ఎండి యూసుఫ్ ,సిపిఐ రాష్ట్ర నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలోచెన్న విశ్వనాథం, సుపారి రాములు, గుగులోతు తిరుపతి ,చింత భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల ఇండ్లలో పోలీసుల సోదాలు

**సూర్య జగిత్యాల**



అధిక వడ్డీల వ్యాపారం చేస్తున్న పలువురి ఇళ్లపై జగిత్యాల పోలీసులు శనివారం ఏకకాలంలో దాడులు చేశారు. ఉదయం నుంచి పలువురి ఇళ్లలో సోదాలు చేసిన పోలీసులు ప్రాంసరీ నోట్లు, బ్లాంక్ చెక్కులు, భూముల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ మధ్యకాలంలో అవసరాన్ని ఆసరగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలు ఇస్తూ ఆస్తులను జప్తు చేసుకుంటున్నారు. పలు సంఘటనల నేపథ్యంలో ఈ దాడులు చేసినట్టు తెలిసింది.

## బీజేపీలో చేరిన సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, పలువురి చేరిక



**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము కు చెందిన మల్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, పద్మశాలి సం ఘం ఉపాధ్యక్షులు కైలాసాని సత్యనారాయణ పద్మశాలి యువజన సంగం అధ్యక్షులు మార్గం అశోక్, కొండ నాగరాజు, కంచర్ల రాంచెంద్రమ్ వీరితో పాటుగా యాభై మంది బండి సంజయ్ అద్వర్యం లో బీజేపీ లో చేరినారు. కొడిమ్యాల నుండి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కైలాసాని సత్యనారాయణ, పద్మశాలి యువజన సంగం అధ్యక్షులు మార్గం అశోక్, వార్డ్ మెంబర్ కొండ నాగరాజు, కంచర్ల రాంచెంద్రమ్ వీరితో పాటుగా యాభై మంది బీజేపీ లో చేరినారు.పూడూరు నుండి పెద్ది రవి, మాజీ ఉప సర్పంచ్ బండ లింగారెడ్డి వీరితో పాటు ఐదుగురు మాజీ వార్డ్ మెంబెర్స్ లతో పాటు ముప్పై మంది బండి సంజయ్ ఆధ్వర్యంలో బీజేపీ లో చేరినారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు సరికాదు

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీవిరమణ వయో పరిమితి61 ఏళ్ళు లేదా 33 ఏళ్ళ సంవత్సరాల సర్వీసు నిర్ణయించారని అంటూ, ఒకటో తేదీన ఉద్యోగులకు వేతనాలు ,పెన్షనర్లకు పెన్షన్లు అందడం లేదనే అసత్య ప్రచారాలను తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఖండించారు. శనివారం అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రతి పక్షాలకు చెందిన నేతలు కొందరు సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయడం సరైనది కాదని పేర్కొన్నారు.ఇలాంటి ఊహాజనిత,ఆసత్య ప్రచారాలు నమ్మవద్దని ఆయన సూచించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కే.సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ,దిండిగాల విట్టల్, బి.శంకర్, హన్మాండ్లు,మురలీదర్,తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్2**



రాయికల్ పట్టణంతో పాటు,మండలంలోని కుమ్మరి పల్లి గ్రామాల్లో పలువురి కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన బి అర్ ఎస్ కార్యకర్త వొళ్ళాల అరుణ్ తండ్రి రమేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి, గ్రామానికి చెందిన కార్యకర్త కోడీమ్యాల రాజు తండ్రి బాలయ్య అనా రోగ్యం తో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అలాగే రాయికల్ పట్టణ 11వ వార్డు యూత్ నాయకులు ఆకు రాజేందర్ తల్లి ఆకు రాజు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, కౌన్సిలర్ శ్రీదర్ రెడ్డి, మహేందర్ నాయకులు బాబా,హుస్సేన్, రామ్మూర్తి,శేఖర్,ఎంపీటీసీ దొంతి నాగరాజు, మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి గౌడ్,సంకే సాగర్, మధు, వీరస్వామి, నవీన్,రఫీ,మల్లేష్,తదితరులు ఉన్నారు.

## అరవింద్ ఓటమి ఖాయం

**- నిజామాబాద్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



ఐదేళ్లలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హామీలను విస్మరించారు గనుకనే ఆయనకు ఎక్స్‌పయిర్ డేట్ వచ్చిందని ఆయన ఓటమి ఖాయమని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి టి. జీవన్‌రెడ్డి విమర్శిం చారు. జగిత్యాలలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన అర్వింద్ తాను లెవనెత్తిన అంశాలనే ఇప్పుడు చేస్తామని హామీలను గుప్పిస్తున్నారన్నారు. ఇన్నాళ్లు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. నిజామాబాద్ పట్టణంలో కనీసం మహిళా డిగ్రీ కళాశాల కూడా లేదన్నారు. రైతులకు పసుపు బోర్డు అన్నారు. ఎందుకు తేలేదని ప్రశ్నించారు. తాను గెలువగానే పసుపు బోర్డుతోపాటు క్వింటాళుకు 15 వేల మద్దతు ధర కల్పిం చేలా గళమెత్తుతానని అన్నారు. బీడి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. 400 సీట్లు వస్తే రాజ్యాంగం మార్చుతామన్న మోదీ ఇప్పుడు నేను అనలేదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి గెలుస్తుందని జీవన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మాజీ చైర్మెన్లు విజయలక్ష్మి, గిరి నాగభూషణం, సోషల్ మీడియాకోఆర్డినేటర్ ఆకుల నాగరాజు, నాయకులు బండ శంకర్, గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి



**సూర్య -కోరుట్ల**

రానున్నపార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవిందను భారీ మెజార్టీతో గెలిపించాలని జగిత్యాల నియోజ కవర్గం ఇన్చార్జ్ డాక్టర్ భోగ శ్రావణిఅన్నారు. శనివారం మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామం లో శక్తి వందన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించారు. అలాగే అలాగేప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల గ్యాస్ కనెక్షన్, కిసాన్ సమ్మాన్ యోజన , ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి , సంక్షేమ పథకాల ద్వారా స్ట్రీట్ వెల్డింగ్ లోన్స్ ,ముద్ర లోన్స్ ద్వారా లబ్ధి పొందుతున్నారు అని అన్నారు. నిజామాబాద్ కి పసుపు బోర్డును తీసుకువచ్చి పసుపు రైతుల కష్టాలను తీర్చిన ఘనత మన ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌దే అని అదే విధంగా రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవిందన్ని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్ పాల్గొన్నారు.

## జగిత్యాలలో బిపి మండల్ వర్ధంతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బిపి మండల్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల్ బీసీల ఆశాజ్యోతి, సామాజిక న్యాయ తత్వవేత్త అన్నారు. బీసీలు ఈ మాత్రమ న్నా విజిబిల్‌గా ఉండటానికి కారకుడు మండల్ అని కొనియాడారు. కమిషన్ చైర్మన్‌గా బీసీల న్యాయమైన రిజర్వేషన్ల కోసం ఆమోఘ కృషి చేసినవాడు, ఒక దశాబ్దపు సామాజిక యుద్ధానికి కారకుడు అని వివరించారు. విద్యా ఉద్యోగాల్లోనూ, చట్టసభల్లోనూ, ఆర్థిక రాజకీయ రంగాల్లోనూ బీసీలు తమ పూర్తి వాటా పొందేంతవరకూ బీసీలకు విముక్తి లేదని స్పష్టంగా ఎలుగెత్తి నవాడు, అందుకోసం జీవితాంతం పోరాడినవాడన్నారు ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యూత్ కో ఆర్డినేటర్ హృషికేష్ మరియు బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిపి మండల్ సిఫార్సులు అమలు చేయాలి

**- జికెఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్. - పెద్దపల్లిలో జికెఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు.**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

ప్రభుత్వానికి, గొర్రె కాపరులకు మధ్య వారధిలా బిపి మండల్ సిఫార్సుల అమలు కోసమే గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఆవిర్భవించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవం, బిపి మండల్ 42వ వర్ధంతిని పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గొఱ్ఱెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగరాజు యాదవ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మారం తిరుపతి యాదవ్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. బిపి మండల్ 42వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ తో కలిసి మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి



యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కాపరులకు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెగ్యులేటర్ మార్కెట్ ఆవశ్యకతపై వివరించామన్నారు. రెగ్యులేటర్ మార్కెట్ తో గొర్ల కాపరులు, మాంస వినియోగదారులు తూకం పద్ధతిలో గొర్రెలను, మేకలను కొనుక్కునే అవకాశం దొరుకుతుందని తద్వారా రైతులకు, వినియోగదారులకు సరైన న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మార్కెట్లను ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అనుసంధానంతో నిర్వహించినట్లయితే సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతాయని ముఖ్యమంత్రికి వివరిస్తూ లేఖ రాయడం జరిగిందని అన్నారు. రెగ్యులేటరీ మార్కెట్ ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేస్తామని, సంఘాల ఆర్థిక బలోపేతం కోసమే జికెఎస్ఎస్ పనిచేస్తుందని, బిపి మండల్ సిఫార్సుల అమలు కోసం పోరాటం చేఇస్తామని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ మాట్లాడుతూ బిపి మండల్ సిఫారసులు అమలయితే దేశంలో బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల నాగరాజు యాదవ్, మేకల నరసయ్య యాదవ్, అట్ల సాగర్ యాదవ్, ఆవుల రాజేష్, బత్తిని లక్ష్మణ్, తమ్మనవేని అంజి, కొమ్ము లచ్చయ్య, మల్లెత్తుల ఐలయ్య, కాల్వ కొమురయ్య, గంగనేని రఘు, కొమ్మ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## చేయి చేయి కలిపారు.. ఆర్థిక సహాయం అందించారు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తమతో విద్యనభ్యసించిన స్నేహితు ని కుటుంబానికి చేయి చేయి కలిపి తలో కొంత పోగుచేసి మిత్రు లందరు కలిసి ఆర్థిక సహాయం అందించి ఆస రాగా నిలిచారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన మెట్టు రాములు (35) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాములతో కలిసి చదువుకున్న స్నేహితు లంతా కలిసి రూ 20వేల రూపాయల నగదును శనివారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గోలి నరేష్, వడ్లూరి సాగర్, జనగామ అన్వేష్, కల్వల సందీప్, కొంతం మధుకర్ పాల్గొన్నారు.

## శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ లో శ్రీ భక్త ఆంజనేయ స్వామి సహిత శివపంచాయతన సహిత నవగ్రహ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శనివారం సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో సుంకు రాంచందర్, బండి రోహిత్ మరియు సముద్రాల రాజేందర్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త ముకుంద రాజన్న స్వామి తో పాటు దేవాలయ ప్రతిష్ట కమిటీ భక్తజన బృందం, బోనాల మల్లయ్య, కొట్టె పెద్ద సత్యం, చిన్న సత్యం, గడ్డి రమేష్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, ఆంజనేయ భక్తులు మరియు పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 14 నుంచి 18 వరకు సీతారాముల మహోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శ్రీ జగత్ మహామునీశ్వర స్వామి ఆలయంలో ఈనెల 14 నుంచి 18 వరకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు శ్రీ బసవత్తుల రాజమౌళి ఆచార్యులు తెలిపారు. ఐదు రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించి 18న శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని తిలకించాలని రాజమౌళి ఆచార్యులు కోరారు.

## ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాజనవేన సదయ్య, ఎండి మునీర్, మాదాసి సతీష్, బంగారు రమేష్, అల్లం దేవేందర్, పులి ఇంద్రకరణ్ రెడ్డి, రానవేన శ్రీనివాస్, సబ్బని రాజమల్లు, తాంద్ర సురేష్, ఆషాడపు సురేష్, పాల రాజేశం, అనుముల రాజి రెడ్డి, గీస రాజు, రమేష్ శ్యామ్ ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తా

**- స్థానికుడినైన నాగెలుపుకు సహకరించాలి**

**- ప్రొఫెసర్ డా. నతానియేలు**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

స్థానికుడినైన నాగెలుపుకు ప్రజలు సహకరించాలని పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రొఫెసర్ డా. నతానియేలు కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని తెలిపారు. ఇప్పటివరకు స్థానికేతరులు పెద్దపల్లి ఎంపీలుగా గెలిచారని, నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో అవగాహన, పట్టు లేకపోవడంతో అభివృద్ధి జరగలేదన్నారు. పాలిటెక్నిక్, మైనింగ్, పిజి కళాశాలలు, విశ్వ విద్యాలయం లేవని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక నాయకత్వం ఎంపీగా గెలవక పోవడమే ఇందుకు కారణమన్నారు. పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన తాను స్థానికుడనని ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే విధ్య, వైద్యం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో కర్రె మహేందర్ రెడ్డి, జంగ మహేందర్ రెడ్డి, పల్లెల్ల వీరస్వామి, దొడ్డె బాపు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు ఆదేశాల మేరకు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశమాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు గారి 25వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా పనిచేసి అజాత శత్రువుగా పేరుపొందారు. అంతేకాకుండా దేశంలోనే ఒక ఉన్నతమైన స్పీకర్ గా పనిచేసిన ఘనత ఆయనకే దక్కింది మంథని నియోజకవర్గంలో మారుమూల గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఆయనకే దక్కింది. బస్సు డిపో ను ఏర్పాటు చేసి ప్రజలకు సేవ అందించారు. దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణలో ఒక మంచి పరిపాలనలో ఆయన వంతు కృషి చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త శ్రీపాద రావు ఆశయ సాధనాలను ముందుకు తీసుకుపోయి కాంగ్రెస్ పార్టీ బలపటానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు , పుష్పకళా శ్రీమాన్ , మండల అధ్యక్షులు కుమార్ యాదవ్ పట్టణకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ , ఉపాధ్యక్షులు వేముల రాజు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు బొడ్డుపల్లి శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, మహేందర్, ఫసి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలు మరువలేనివి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు సేవలు మరువలేనివని జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎస్కే.అక్బర్ అలీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ నందు శ్రీపాదరావు 25వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కె.కిషన్ రెడ్డి, పి.సమ్మయ్య, మోహన్ రావు, శ్రీనివాస్, తిరుపతి, రెడ్డి, అవినాష్, కండె రవి, సారయ్య నాయక్, ప్రశాంత్, మరియు అధిక సంఖ్యలో కాంటాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. రామగిరి మండలం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్, ముస్త్యాల మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజు, కన్నూరి నర్సింగరావు, సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, ఎండి.ఇస్మాయిల్, కన్నూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య - సుల్తానాబాద్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, స్వర్గీయ శ్రీపాదరావు ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపాద రావు 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ రమణారావు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన దుదిల్ల శ్రీపాద రావు మన మధ్యలో లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీనుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, గజబింకర్ జగన్, అమిరిశెట్టి రాజలింగం, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్, కుమార్ కిషోర్ లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీలోకి భారీ చేరికలు

**సూర్య శంకరపట్నం**




కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ కుమార్ యాదవ్ తో పాటు బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు శనివారం నాడు కరీంనగర్లో బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు.వారికి ఆయన కాశాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కి సేవలు అందించిన కానీ నా పైన పార్టీ నాయకులు విమర్శలు చేస్తూ నన్ను అవమాన పరుస్తూ పార్టీలో గుర్తింపు లేకుండా చేశారని ఆయన ఆవేద వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నుంచి మళ్లీ బిజెపి పార్టీ సొంత గూటికే చేరానన్నారు. నాతోపాటు పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డ్ సభ్యులు మాడ శ్రీకాంత్ రెడ్డి, చిప్ప బత్తిని శ్రావణ్ కుమార్, కొత్త సారయ్య, మాడ రవీందర్ రెడ్డి, కొండపాక రాజయ్య, కానుగంటి నారాయణరెడ్డి, కొక్కొండ నరేందర్, ఇట్టవేణి రాజయ్య, ఊకంటి తిరుపతి, తాటికొండ సంపత్, సూరం రాజబాబు, బోనగిరి ప్రవీణ్, తోపాటు తదితరులు ఉన్నారు.ఈ చేరికల కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ,బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, కౌన్సిలింగ్ సభ్యులు దండు కొమురయ్య ,మండల నాయకులు దొంగల రాములు, దాసరపు నరేందర్, సారయ్య, కొయ్యడ అశోక్ ,జంగా జైపాల్, చర్ల శ్రీనివాస్, రాస మల్ల శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## పార్లమెంటు నియోజకవర్గం మైనారిటీస్ ఇన్చార్జిగా తాజుద్దీన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లనే దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం మైనారిటీస్ ఇన్చార్జిగా తాజుద్దీన్‌ని ఆల్ ఇండియా కాంగ్రెస్ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్, తెలంగాణ ఇన్చార్జ్ ఫరాహాన్ ఆజ్మీ నియమించడం జరిగింది. వీరితో పాటు కరీంనగర్ పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అబ్జర్వర్లను కూడా నియమించడం జరిగింది.

## స్టేట్ లెవెల్ వాగ్దేవి ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్లో రన్నర్స్ ట్రోఫీ విజేతగా శ్రీ చైతన్య ఇంజనీరింగ్‌కళాశాల

**సూర్య తిమ్మాపూర్**



వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల, వరంగల్ వారు నిర్వహించిన స్టేట్ లెవెల్ వాగ్దేవి ట్రోఫీ క్రికెట్‌టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్ లో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, కరీంనగర్ విద్యార్థులు ఎస్సార్ యూనివర్సిటీ, వరంగల్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో రన్నర్స్ ట్రోఫీని అందుకున్నారు. విద్యార్థులు కళాశాలకు విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పొందిన ట్రోఫీని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డికి అందజేసినారు. ఇట్టి సందర్భంగా చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి అవకాశం ఎప్పుడు వచ్చినా ఈ విధంగా అన్ని క్రీడల్లో పాల్గొని ప్రథమ విజేతలుగా నిలవాలని విద్యార్థులను కోరారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనటం వలన క్రీడా నైపుణ్యమే కాకుండా మానసిక ఉల్లాసంతో పాటు చురుకుదనంగా ఉండి చదువు పట్ల కూడాఆసక్తి పెంపొందించుకోగలుగుతారని విద్యార్థులకు సూచనలు తెలియజేశారు.ఇట్టి సమావేశంలో పాల్గొన్న మీడియా ఇంచార్జ్ గొంటి రమేష్, ఫిజికల్ డైరెక్టర్ సునీత, డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు అందరు విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**సూర్య ఇబ్రహీంపట్నం..**

బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నిజామాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బిజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న వారి గోడును పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బిజెపి నాయకులు దేవుళ్ళ పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారని 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్, జడ్పీ చైర్మన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల నృత్యకారినిని సన్మానించిన రాష్ట్ర చైర్మన్

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం రామాజిపేట్ గ్రామానికి చెందిన దివ్యాంగ కూచి పూడి కళాకారుని బొమ్మ కంటి అంజన శ్రీ (జూనియర్ సుధా చంద్రన్) ను తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య సాల్వతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు.వీరయ్య నూతన చైర్మన్ గా నియామకం అయినందున హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి అంజనా శ్రీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ముత్తినేని వీరయ్య దివ్యాంగ కళాకారిని అంజన శ్రీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కూచిపూడి లో రాణిస్తూ,రాష్ట్ర జాతీయ స్థాయిలో పలు అవార్డులు అందుకోవడం చాలా సంతోషమని మునుముందు కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ఆమెకు అన్ని సహకారాలు కల్పిస్తామని తెలిపారు.

## ప్రారంభమైన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ వేద పండితుడు గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి, నవగ్రహ పూజలతో హోమంలు వైభవంగా జరిగాయి. శివ ప్రతిష్ట మహోత్సవాలు అదే గ్రామంలో పురాతన శివాలయ స్థలంలో నూతన శివాలయ నిర్మాణం, మహకళ వంశీయుల చేత కాబడింది. అందులో భాగంగానే శనివారం ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.



## ఒక్కో ఇంటికి ఐదుసార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థించాలి

**-బీజేపీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో జరిగిన 'బూత్ విజయ సంకల్ప అభియాన్' సమావేశం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. పోలింగ్ బూత్ స్థాయి నాయకులు హాజరైన ఈ సమావేశానికి 7 వేల 500 మంది వచ్చారు. వీరి రాకతో రాజశ్రీ గార్డెన్ కిటకిటలాడింది. గార్డెన్ కాన్ఫరెన్స్ హాలుతోపాటు బయట కూడా వేలాది కుర్చీలు వేసి ప్రత్యేకంగా తెరను ఏర్పాటు చేసి వక్తల ప్రసంగాలను తిలకించేలా ఏర్పాట్లు చేశారు... ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ ఎన్నికల్లో పోలింగ్ బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు జరిగే నాటికి ఒక్కో ఇంటికి 5 సార్లు వెళ్లి ఓట్లు అభ్యర్థించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వీటితోపాటు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. సమావేశానికి హాజరైన కార్యకర్తల జోష్ ను చూసిన బండి సంజయ్ "కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులే దొరకడం లేదు... కానీ బీజేపీని చూడండి.. ఇక్కడికి వచ్చిన 7 వేల 500 మంది పోలింగ్ బూత్ నాయకులంతా ఎంపీ అభ్యర్థులే.... రేపు జరగబోయే ఎన్నికల్లో ఇగ మీ దమ్ము చూపండి" అని పేర్కొన్నారు. అంతకుముందు మాట్లాడిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ 'ఈసారి బండి సంజయ్ గెలిచి కేంద్ర మంత్రి కావడం కాబోతున్నారు'అని చెప్పారు. కరీంనగర్ లో బీజేపీ గెలుపు ఎప్పుడో ఖాయమైందని చెప్పిన దుగ్యాల.. ఈసారి బండి సంజయ్ కు పోలైన ఓట్లలో 51 శాతం ఓట్లు వచ్చేలా కార్యకర్తలు క్రుషి చేయాలని, తద్వారా బంపర్ మెజారిటీతో బీజేపీని గెలిపించాలని కోరారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా

**- ఐదు లక్షల నగదు, ప్రామిసరీ నోట్లు, చెక్కులు స్వాధీనం.**

**సూర్య మెట్‌పల్లి:**



అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారి ఇండ్లు కార్యాలయాల పై జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సీఐ నవీన్ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం దాడులు జరిగాయి. అక్రమ వడ్డీ వ్యాపారానికి సంబంధించిన విలువైన డాక్యుమెంట్లు, నగదు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ముగ్గురు అక్రమ వడ్డీ వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ. ఐదు లక్షల నగదుతో పాటు 87 లక్షల విలువగల ప్రామిసరీ నోట్లు, 26 బ్యాంక్ చెక్కులు, నోట్ బుక్ లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్న వారి ఆర్థిక మోసాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 14 నుండి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను శనివారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారి రాజయ్య, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు తీర్చిన ఎంపీటీసీ

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఇందిరానగర్ గ్రామంలో నాలుగవ వార్డులో బోరు మోటారు చెడిపోయి గత నాలుగు మాసాలుగా ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యాగ్రామస్తులు ఎంపీటీసీ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి కొత్త మోటారు వైరు పైపు స్టాటరు ఇప్పించి గ్రామస్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించినందుకు ఎంపిటిసి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి ,సిరిగినేని కొండల రావు, అలువాల శంకర్, తవ్వంపల్లి ప్రభాకర్, గంగిపల్లి శంకర్, కవ్వంపల్లి అనిల్ ,పొన్నాల మల్లయ్య, తోళ్ళ అంజయ్య ,అల్వాల దినేష్, పీస్పల్లె మల్లయ్య,అలువాల రాజ్ కుమార్ , గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ వడ్డీ వ్యాపారుల ఇళ్ల పై పోలీసుల దాడులు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణ, మండలంలోని వాడు గ్రామాలలో ఎలాంటి లైసెన్స్ లేకుంగా అక్రమంగా అమాయక జనాలకు అధిక వడ్డిలకు రుణాలు ఇస్తున్నారనే సమాచారం మేరకు శనివారం పై అధికారుల ఆదేశాల మేరకు కోరుట్ల పోలీసులు అక్రమంగా అధిక వడ్డీలకు రుణాలు ఇస్తున్నారనే పలువురు వడ్డీ వ్యాపారస్తుల ఇండ్లలో సొదలు నిర్వహించారు. పట్టణంలోనిఅరిషెల్లి రాజేశం ఇంట్లో సుమారు రూ,69 లక్షల విలువ చేసే ప్రామిసరీ నోట్స్, రిజిస్టర్స్ , రూ. 1,28,000/- నగదు పట్టుబడగా వాటిని స్వాధీన పరుచుకొని సంబంచిన వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.



ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
ఆదివారం 14 ఏప్రిల్ 2024



# తెలంగాణ ప్రజలను తెలివిలేనోళ్లంటావా?

**- కొట్లాడి తెలంగాణ సాధించి అధికారమిస్తే...తెలివిలేనోళ్లంటావా?**

**- తెలంగాణ సొమ్మును దోచుకుని తెలివిలేనోళ్లంటావా? - కేటీఆర్ పై విరుచుకుపడ్డ బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ప్రజలకంటే ఆంధ్రోళ్లు తెలివైన వాళ్లంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ భగ్గుమన్నారు. "కొట్లాడి రాష్ట్రం సాధించిన తెలంగాణ ప్రజలను తెలివిలేనోళ్లంటావా? అమెరి కాలో చిప్పలు కడిగిన నీకు అధికారం అప్పగిస్తే.. తెలివి లేనోళ్లంటావా. సకల జనుల సమ్మె చేసి ఉద్యోగాలనే ఫణంగా పెట్టిన తెలంగాణ ఉద్యోగులను తెలివిలేనోళ్లంటావా? తెలంగాణ కోసం పోరాడి బలిదానమైన 14 వందల మంది నీకు తెలివిలేనోళ్లా?" అంటూ నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజలారా.... పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బీఆర్ఎస్ ను ఈడ్చి తన్నాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో తెలివిలేనోళ్లు మాత్రమే బీఆర్ఎస్ కు ఓటేయాలని, తెలివి ఉన్నోళ్లెవరూ బీఆర్ఎస్ కు ఓటేయొద్దని, బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి 'బీఆర్ఎస్ కార్యకర్తలారా... మీరు నిజంగా తెలంగాణ వాదులైతే... మీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే బీఆర్ఎస్ నుండి బయటకు రండి... బీఆర్ఎస్ ను భూస్థాపితం చేయండి"అని పిలుపునిచ్చారు... కరీంనగర్ లోని 21వ వార్డు



బాలాజీనగర్ లో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. తాగడానికి నీళ్లు లేక, అస్తవ్యస్తమైన డ్రైనేజీతో ఇబ్బంది పడుతున్న బాలాజీ నగర్ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బాలాజీ నగర్ పాకిస్తాన్ లో ఉందా? బంగ్లాదేశ్ లో ఉందా? ... ఇది కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోనిదే.. ఇక్కడికి నీళ్లు రావు... మరి మిషన్ భగీరథ ఏమైంది? కమీషన్ల కోసం మిషన్ భగీరథ పేరుతో పైపులు వేసిన్రు తప్ప... ఎవ్వరికైనా నీళ్ళు ఇచ్చారా? .... కరీంనగర్ కార్పొరేషన్ లోనే ఉన్న బాలాజీనగర్ కే నీళ్లు రాకపోతే... ఇక తండాల, గ్రామల పరిస్థితి ఎట్లుందో అర్థం చేసుకోండి.. పన్నులు కట్టించుకుంటారు? నీళ్లు ఇవ్వరా?... నీళ్లు ఇచ్చేదాకా వెంటపడతానని అన్నారు.మా తెలంగాణోళ్లకు తెలివి లేదా? సిగ్గుండాలే...మా తెలంగాణ ప్రజలకు తెలివిలేదు కాబట్టే తెలంగాణ కోసం ఉద్యమం చేసి 14 వందల మంది బలిదానమయ్యారా? మా తెలంగాణ వాళ్లకు తెలివి లేదు కాబట్టే తెలంగాణ సాధించుకున్నమా?.... మా తెలంగాణోళ్లకు తెలివి లేదు కాబట్టే మీకు అధికారం కట్టబెట్టామా? మా తెలంగాణ ఉద్యోగులు తెలివిలేకనే సకల జనుల సమ్మె చేశారా? ఇప్పుడు.. మీకు తెలంగాణ ప్రజలు తెలివి లేనోళ్లుగా కన్పిస్తున్నారా? సిగ్గుండాలే....తెలంగాణ ప్రజలారా... కేటీఆర్ కొడుకు మాటలు విన్నారు కదా.... మనమంతా తెలివిలేనోళ్లమట. దద్దమ్మ మలట. మీ అందరికీ అప్పీల్ చేస్తున్నా.... ఇక మీరంతా ఆలోచించండి... మనకు తెలివి ఉందా? లేదా? తెలివిలేనోళ్లంతా బీఆర్ఎస్ కు ఓట ేయండి... తెలివి ఉన్నోళ్లంతా బీజేపీకి ఓటేయండి అని అన్నారు.ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎంపీగా ఎందుకు పోటీ చేస్తున్నారంటూ వినోద్ కుమర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.....'నా ఇష్టం.. ఎక్కడైనా పోటీ చేయొచ్చు.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.. ఎంపీగా పోటీ చేసే హక్కు నాకుంది. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చు. ఆయనెవరు అడగడానికి? దమ్ముంటే స్మార్ట్ సిటీ నిధుల్లో అవకతవకలపై కేసీఆర్ ను ఎందుకు నిలదీయలేదో అపర మేధావి చెప్పాలి అని అన్నారు.

# ఘనంగా బీపీ మండల్ వర్ధంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**

బీసీ ల అభ్యున్నతి కి కృషి చేసిన బీపీ మండల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్ పేర్కొన్నారు. శనివారం బీపీ మండల్ 42 వ వర్ధంతి నీ పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్ అధ్వర్యంలో సంగ నాయకులు రాజారాంపల్లి గ్రామంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళుర్పించారు. ఆనంతరం గొర్రె కాపర్ల సంక్షేమ సంఘం నాలుగో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అమలవుతున్న బీసీ రిజర్వేషన్లకు మూల పురుషుడు బిపి మండల్ అని, వారి చరిత్రను గత ప్రభుత్వాలు విస్మరించాయని అన్నారు. నేటి యువత వారి సేవలను గుర్తించి వారి ఆశయ సాధనకు కృషి చేయాలనీ అన్నారు. వారి చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా ప్రతి మండల కేంద్రంలో బీపీ మండల్ విగ్రహాలని ఏర్పాటు చేస్తామని అన్నారు. బీసీ ల అభ్యున్నతి కి, యాదవుల సంక్షేమానికి కృషి చేసిన నాయకుడిగా , బీసీ రిజర్వేషన్ లకు కృషి చేసిన మహనీయులు మండల్ అని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గొర్ల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్,యాదవ సంఘం రాష్ట్ర నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగరాజు రాజారాం పల్లి తాజా మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్



యాదవ్,యాదవ సంఘం యూత్ అధ్యక్షులు మేకల సంతోష్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్ముల నరేష్,యాదవ సంఘం అధ్యక్షులు మేకల రాయమల్లు, పాత గూడూరు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు కోట శ్రీశైలం, నక్క సత్తన్న సంఘం పెద్దలు దాసరి మల్లయ్య, సంగ ఓదెలు,మేకల కొమురయ్య మేకల ఓదెలు,సురేష్ గాజనవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావుకు ఘన నివాళి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్,కాంగ్రెస్ నేత స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి



అంజలి ఘటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ క్యాంపెనింగ్ కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా దుద్దిల్ల శ్రీపాదరావు చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడంలో శ్రీపాదరావు కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. పట్టణంలోని సిరిసిల్ల నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలు శ్రీపాదరావు చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు అడ్డగట్ల శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేలుమల స్వరూపతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కాలభైరవ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**





సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్ లో గల శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ కాళభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ గోపుర కలశ పూజ కార్యక్రమాలలో భాగంగా శ్రీ రాచర్ల రఘురామ శర్మ గారిచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలభైరవ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం కాళభైరవ స్వామి విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం వేదమూర్తులైన బ్రాహ్మణ ఉత్తములచే శాంతి పాఠం, స్వస్తివాచనం, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, దేవతాహ్వానం, గణేశ, మాతృక యోగిని, వాస్తు క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్ర మండల స్థాపన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ స్థాపిత దేవతాహవనం, జలాధివాసం, యజ్ఞ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడేపు రవీందర్, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, ఆలయ అధ్యక్షులు వడ్లకొండ ఆనందం, ఉపాధ్యక్షులు కొడం అమర్నాథ్,కార్యదర్శి కుడిక్యాల శంకర్, సహాయ కార్యదర్శి పత్తిపాక వేణుగోపాల్, కోశాధికారి కొమాకుల ఆంజనే యులు, యేముల నారాయణ, కొడం నారాయణ, తడుక విశ్వనాథం, స్వర్గం ప్రసాద్, అంకారపు కృష్ణహరి, గుండ్లపెల్లి శ్రీనివాస్, ఆలయ కార్యవర్గ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు అన్నదానం

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం నీలోజిపల్లిలో హనుమాన్ మాలాధారణ స్వాములకు శనివారం కూస మహేం దర్- రమ్య దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కూస నర్సయ్య,పుల్లూరి శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా దాదాపు 40 మంది ఆంజనేయ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. కుటుంబ సభ్యులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా బీ.పీ మండల్ వర్ధంతి

**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి మండల కేంద్రంలో శనివారం బి పి మండల్ వర్ధంతి వైస ఎంపీపీ ఆవుల సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల సత్యం మాట్లాడుతూ. ఓ బిసి రిజర్వేషన్ పితామహుడు, బిహార్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత ప్రజా నాయకుడు 40 ప్రతిపాదనలతో మండల్ నివేదికను పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టాలని 1990వ సంవత్సరంలో ఆగష్టు 7వ తేది రోజు పార్లమెంట్ లో మండల్ నివేదికను ప్రవేశ పెట్టిన ఓబిసి రిజర్వేషన్ పితామహుడని అయన అన్నారు. దివంగత బిందేశ్వరీ ప్రసాద్ మండల్ అందరివాడు అందరిలో కలిసి మెలిసి ఉండే మనిషి అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు నర్సాపురం రవీందర్, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కచుకొమురయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, యాదవ సంఘం గొల్లపల్లి మాజీ అధ్యక్షులు ఆవుల లచ్చన్న, సంఘం ఉపాధ్యక్షులు సందేవేని సతీశ్, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, కాలువ కొమురయ్య, కృష్ణ కొమల్ల జలంధర్ మల్లయ్య కన్ను తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ లో ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

**సూర్య వేములవాడ టౌన్**



తెలంగాణలో హరిహర క్షేత్రం గా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీరామనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం, పరివార దేవతార్చనలు జరిగాయి. ఉగాది నుండి ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు ఈనెల 17న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణోత్సవంతో ముగుస్తాయి. ప్రతిరోజు సాయంత్రం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో సదస్యాన్ని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు జరిగే పెద్ద సేవ ఊరేగింపు ఈరోజు వాతావరణం సరిగా లేనందున ఆలయ అధికారులు రద్దు చేశారు.

# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర శ్రీపాదరావు

## - ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆ మహానుభావుడు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

## - రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

ఏ మాత్రం కూడా ప్రజాదరణ తగ్గకుండా, ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానుభావుడు దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో దివంగత శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం సమర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీపాదరా వు శాసనసభాపతిగా మృదు స్వభావంతో వ్యవహరించి ప్రతి ఒక్కరి మన్ననలను పొందినట్లు చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకే సార్వభౌమాధికారం ఉంటుందని, ప్రజలు అధికారాన్ని చట్టసభల



ద్వారా వినియోగించుకుంటారని, ప్రభుత్వ విధానాలు చట్టసభల్లో జరిగే చర్చల ద్వారానే రూపొందుతాయనే విషయాలను ప్రజలకు తెలియజేపిన గొప్ప నాయకుడు శ్రీపాదరావు అని కొనియాడారు. ప్రభుత్వ విధానాల తీరుతెన్నులను తెలుసుకొనే అధికారం ప్రజా ప్రతినిధులకు ఉంటుందని, ఇందుకుగాను అధికారులు ప్రజాప్రతినిధులను అధికార కార్యక్రమాలకు ఆహ్వానించడం వారి కర్తవ్యం అని గుర్తు చేస్తూ ప్రజా ప్రతినిధుల ప్రాధాన్యతను పెంచిన గొప్ప రాజకీయ నాయకుడు శ్రీపాదరావు అని చెప్పుకొచ్చారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆదర్శవంతమైన జీవితాన్ని ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన మహెూన్నతమైన వ్యక్తిత్వం కేవలం ఆ మహానుభావుడికే సొంతమని అన్నారు. ఒకవైపు స్పీకర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మరిచిపోకుండా వారికి మరింత దగ్గరవుతూ, విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజల అభిమానాన్ని చూరగొన్న శ్రీపాదరావు నేటి రాజకీయ నాయకులకు మార్గదర్శకులని వివరించారు. అనంతరం శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,



చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి అన్నదాన వితరణ కార్యక్రమాన్ని రాజ్ ఠాకూర్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ధర నిబంధన సంఘాల ముఖ్య నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, నాయిని ఓదెల యాదవ్, బొమ్మక శైలజ, రాజేష్, గుమ్మడి రవి, తాళ్లపెల్లి యుగంధర్, ఎండి యాకూబ్, ఫజల్ బేక్, బేతాళ కోటేశ్వర్, నాయిని మల్లేష్ యాదవ్, కళ్యాణి సింహాచలం, కొప్పుల శంకర్, ఎండి. ముస్తఫా, గట్ల రమేష్, ఐఎన్ టియుసి నేత బి.జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ.. అందని కూలి...

## - మండు వేసవిలో పని చేసిన అందని కూలి

**సూర్య వేములవాడ టౌన్**

జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేసే కూలీలకు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు వారం వారం చెల్లించాల్సిన బిల్లులని నెలల పాటు పెండింగ్ పెడుతున్నారు వేములవాడ రూరల్ మండలాల్లో పనిచేసే కూలీలు మండు వేసవిలో పని చేసిన ఉపాధి కూలీల వేతనాల కోసం తమ కష్టఫలాన్ని పొందేందుకు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూడాల్సి వస్తుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వీరంతా గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలే కాబట్టి ఇల్లు గడిచేందుకు కూడా అవస్థలు పడుతున్నారు ప్రస్తుతం వేసవి కావడంతో ఇతర పనులు కూడా కరువై కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని వాపోతున్నారు రెండు మూడు నెలలుగా డబ్బులు జమ కాకపోవడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు దృష్టి సారించి తమ సమస్య తీర్చి పెంచిన కూలీ వేతనాలను ఖాతాల్లో జమ చేయాలని కూలీలు అభ్యర్థిస్తున్నారు

# ఎన్నికల విధులపై వెళ్తున్న హెూంగార్డ్ లకు సీపీ దిశా నిర్దేశం

**సూర్య-గోదావరిఖని:**



తమిళనాడు రాష్ట్రంలో జరగబోయే సాధారణ ఎన్నికల బందోబస్తుకు వెళ్తున్న 64 మంది హెూంగార్డ్ లకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల రోజున తప్పని సరిగా పాటించవలసిన నిబంధనలు వివరిస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు శనివారం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నికల విధులకు వెళుతున్న హెూంగార్డులను ఉద్దేశించి మాట్లాడారు. క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో విధులు నిర్వహించాలి, ఏలాంటి చెడు అలవాట్లు ఉన్న మానుకోవాలని, ఉన్నతాది, కారులు ఇచ్చిన విధులను నిబద్ధతతో పూర్తి చేసి తెలంగాణ పోలీస్, రామగుండం కమీషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విధులు నిర్వహించే సమయంలో ఎక్కడ ఉన్నా ఇంటి వద్ద, కుటుంబ సభ్యలకు ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే స్థానికంగా ఉన్న అధికారులకు సమాచారం అందిస్తే వారు సహాయం అందిస్తారని చెప్పారు. పాస్ పోర్ట్ ద్వారా ఇవ్వబడిన డ్యూటీ ప్రాంతనికి ముందు రోజే ఎన్నికల బూతు ఉన్న చోటికి చేరుకోవాలని, మీరు ఉన్న ప్రాంతంలో ఉన్నటువంటి వాతావరణాన్ని ముందుగానే గమనించి అసాంఘిక సంఘటనలు జరిగే అవకాశాలు ఉంటే వెంటనే అధికారులకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. డ్యూటీ స్థలాన్ని అత్యవసరమైన పరిస్థితులో అయినా సంబంధిత అధికారులకు చెప్పకుండా వదిలి వెళ్ళకూడదని, సరైన సమయంలో రిపోర్ట్ చేసి అందరితో మర్యాదగా నడుచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డిసిపి(అడ్మిన్) సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సురేంద్ర ఆర్ఐ(హెూం గార్డ్స్) మలేశం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి అమ్ముతున్న

# ఇద్దరు నిందుతుల అరెస్ట్

## - కిలో 270 గ్రాముల గంజాయి సీజ్.

## - గంజాయి సేవించిన, రవాణా చేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవు-వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి

**సూర్య వేములవాడ టౌన్**

వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో గంజాయి నిందుతులకు సంబంధించిన అరెస్ట్ వివరాలను వెల్లడించిన డిఎస్పీ గారు. గంజాయి నిందుతులు

1.పరిగిపండ్ల అన్వేష్ ఏబన్నీ, తండ్రి బీ వెంకటేశ్వర్లు , 26 సం,లు , నివాసం :అల్లూరి సీతారాంనగర్, మంచిర్యాల, మండలం, ప్రస్తుతం శాస్త్రి నగర్,వృత్తిబీ ఆటో డ్రైవరు, వేములవాడ. 2.మర్రిపల్లి సురేష్ తండ్రి :శ్రీనివాస్, 27సం.లు, ధోబి ,నివాసం :సుభాష్ నగర్ వేములవాడ టౌన్ మండలం. ఈ సందర్భంగా డిఎస్పీ గారు మాట్లాడుతూ.... అల్లూరి సీతారాంనగర్, మంచిర్యాల ప్రస్తుతం వేములవాడ పట్టణం శాస్త్రి నగర్ కి చెందిన పరిగిపండ్ల అన్వేష్ ఏబన్నీ మరియు వేములవాడ పట్టణం సుభాష్ నగర్ కి చెందిన మర్రిపల్లి సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు తేది 12.04.2024 న సాయంత్రం సుమారు 15.30 గంటల సమయంలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగాయపల్లి గ్రామం శివారులో రైతు వేదిక వెనుకాల ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయిని అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్.ఐ మారుతి తన సిబ్బంది తో అక్కడికి వెళ్లగా అక్కడ ఉన్న ఇద్దరు ఇద్ధరు వ్యక్తులు పోలీస్ వాహనాన్ని చూసి పారిపోవుటకు ప్రయత్నంచగా వెంటేనే ఎస్.ఐ తన సిబ్బందితో వారిని వెబడించి పట్టుకొని వారి వివరాలు అడుగగా



1.పరిగిపండ్ల అన్వేష్ ఏబన్నీ, తండ్రి బీ వెంకటేశ్వర్లు , 26 సం,లు , నివాసం :అల్లూరి సీతారాంనగర్, మంచిర్యాల, మండలం, ప్రస్తుతం శాస్త్రి నగర్,వృత్తిబీ ఆటో డ్రైవరు, వేములవాడ. 2.మర్రిపల్లి సురేష్ తండ్రి :శ్రీనివాస్, 27సం.లు, ధోబి ,నివాసం :సుభాష్ నగర్ , వేములవాడ టౌన్ మండలం. అని చెప్పగా మొదటి వ్యక్తి తన చేతిలో ఉన్న బ్యాగ్ ఓపెన్ చేయగా టేప్ తో చుట్టబడిన గంజాయి ప్యాకెట్ ఉండగా 1 కిలో 270 గ్రాముల గంజాయిని సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు గతంలో గంజాయి వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో ఐస్ క్రీమ్ బండి నడిపే శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్ మరియు భాను లు అను వారి దగ్గర కొనుగోలు చేసి గంజాయి తాగడానికి అలవాటు పడి, వాళ్ళ దగ్గర గంజాయి కొని అమ్మగా వచ్చే డబ్బులతో బ్రతకావచ్చు అనే ఉద్దేశ్యంతో గంజాయి తాగుడుకు అలవాటు పడిన వేములవడ లోని సుబాష్ నగర్ కి చెందిన భూమేష్, అంబేద్కర్ నగర్ కి చెందిన సచిన్ మరియు అగ్రహారం కి చెందిన సాయిల కు అమ్మేవారు. 3.శ్యామ్ దివాకర్, 4.కుమ్మరి మల్లికార్జున్, 5.భాను, 6.భూమేష్, 7.సచిన్ మరియు 8.సాయి లు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకోవడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్న, సేవించిన,రవాణా చేసిన,విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా డిఎస్పీ గారు హెచ్చరించారు.జిల్లాలో గంజాయ కి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి లేదా, డయల్100 కి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతున్నారు.

# అబద్దాల పునాది మీద కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడింది

## – రేవంత్ రెడ్డి కమర్షియల్ సీఎం. – షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను జీవన్ రెడ్డి ఎందుకు అడ్డుకోలేదు.

## – బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో నాయకుల విమర్శ

**సూర్య,రాయికల్**

అబద్దాల పునాది మీద కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడి ఉందని,అది త్వరలోనే ప్రజా ఉద్యమం తోటి కూలిపోనున్నదని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆధ్వర్యం లో రాయికల్ పట్టణ,మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఇట్టి కార్యక్రమానికి బి అర్ ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్,జడ్పి ఛైర్మెన్ దావా వసంత సురేష్,జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ జివి గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజీ రెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ రాజకీయాలలో విలువలు పాటించే విధంగా గత 30 ఏండ్ల నుండి రాజకీయాలలో కొనసాగి ప్రజా సేవ చేశానన్నారు. రేవంత్ రెడ్డి కమర్షియల్ రాజకీయ నాయకుడనీ, ప్రజలు మోస పోతారు,మోసం చేసే వారిని గెలిపిస్తారు అని ఎన్నికల ముందే రేవంత్ చెప్పాడు అని ప్రజలు దానిని విశ్వసించలేకపోయారని



ఆయన అన్నారు. రేవంత్ అబద్దాల వాగ్దానాలు చెప్పి గెలిచారన్నారు.ముత్యం పెట్ షుగర్ ఫ్యాక్టరీ నీ గతంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టారనీ, గతం లో షుగర్ ఫ్యాక్టరీ మెంబర్ గా జీవన్ రెడ్డి ఉన్నా,ప్రైవేట్ వ్యక్తులకు షుగర్ ఫ్యాక్టరీ నీ అప్పగించారనీ దీనికి జీవన్ రెడ్డి సమాధానం చెప్పాల న్నారు. ప్రజలను మోసం చేసి మళ్ళీ ఓట్ల కు వస్తున్నారనీ,జీవన్ రెడ్డి,అరవింద్ అబద్దాలతో ఓట్లు అడుగుతున్నారనీ,మరొక సారి మోసపోవద్దు అని ఆయన అన్నారు. పసుపు పంట దిగుబడి తగ్గడం తోనే అధిక దర పలుకుతుందని ఆయన అన్నారు.ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తిని ఎంపి గా గెలిపించి తప్పు చేశాం అని,అరవింద్ కి ఓట్లు అడిగే మొకం లేదనీ,మోడీ నీ చూసి ఓటు వేయాలని చెప్పడం ఆయన



అవివేకం అన్నారు. పసుపు బోర్డు పై గ్రామ గ్రామాన ప్రజలు నిలదీయలన్నారు.రేవంత్ రెడ్డి వరికి బోనస్ ఇవ్వడు అని,అధి బోగస్ హామీ అన్నారు. రాయికల్ మండలం అభివృద్ధికి కృషి చేస్తానని, పోడు భూముల సమస్య తీరుస్తా అని,మండలం లో పలు కల్వర్టు ల నిర్మాణం చేపడుతా అని ఆయన హామీ ఇచ్చారు.ప్రజల పక్షాన కొట్లాడే శక్తి నాలో ఉందనీ,కేంద్రం మెడలు వంచి అయినా నిదులు తెస్తానన్నారు.తప్పుడు ఆరోపణలు చేసి కవితని జైల్లో పెట్టారు అని,ఇది మోడీ,రేవంత్ ఇద్దరి కుట్ర అన్నారు.డూప్లికేట్ కాంగ్రెస్ సిఎం రేవంత్ అని,అసలు కాంగ్రెస్ వైయస్సార్ తోనే చనిపోయింది అనీ ఆయన అన్నారు.

**కాంగ్రెస్,బీజేపీ లకు ఒక సిద్ధాంతం అంటూ లేదు.**
**:ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

కాంగ్రెస్,బీజేపీ లకు ఒక సిద్ధాంతం అంటూ లేదు అని,తెలంగాణ ప్రజల పక్షాన ఉండి,ప్రజల కోసం ఢిల్లీలో కోట్లాడే పార్టీ బి అర్ ఎస్ మాత్రమే అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీ లో కొట్లాట,గల్లి లో దోస్తీ ఆట అని, కాంగ్రెస్ ఓట్ల తోనే బీజేపీ అరవింద్ గెలిచాడు అని ఆయన అన్నారు.రాయికల్ గ్రామాన్ని మున్సిపల్ గా చేసి అభివృద్ధికి నిదులు మంజూరు చేశామని గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లో 3900 కోట్ల లోన్ ను మాఫీ చేసింది కేసిఆర్ సర్కార్ అని,74 లక్షల రైతులు కేసిఆర్ కుటుంబం అన్నారు.చెక్ డ్యాం,మిషన్ కాకతీయ,కాళేశ్వరం,తూము ల వల్ల రాష్ట్రం లో జల కళ,భూగర్భ జలాలు పెరిగాయని ఆయన అన్నారు.రాయికల్ లో ప్రతి తండా లో నీళ్ళ ట్యాంకుల నిర్మాణం చేపట్టామని, కెసిఆర్ హయాంలో చేసిన కాల్వ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో ఎన్ని చేశారో చెప్పాలని జీవన్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు.తెలంగాణ ఏర్పాటు ముందు,ఇప్పుడు పంట విస్తీర్ణం లెక్కల తో సహా చెప్తాం అన్నారు.తొంబర్ రావు పెట్ వద్ద తుమ్ ఏర్పాటు చేస్తే,నేడు బొర్ణ పల్లి వరకు జల కళ సంతరించు కున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్, పరీక్షలు జరిపితే,కాంగ్రెస్ కేవలం నియామకాలు



మాత్రమే చేపట్టిందన్నారు. యువతను, మహిళలను మోసం చేసే విధంగా ఆరు గ్యారంటీ ల తో మోసం చేసి కాంగ్రెస్ గెలిచిందని అన్నారు.మూడు చోట్ల ఎమ్మెల్యే గా గెలిచిన సీనియర్ నాయకులు బాజీ రెడ్డి అని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,జెడ్పిటిసి అశ్విని జాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,పాక్స్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి,దీటీ రాజిరెడ్డి,రాజ లింగం,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు,కౌన్సిలర్ లు మహేందర్,లతిక అనిల్,తురగ శ్రీదర్ రెడ్డి,మహేష్ గౌడ్,మ్యకల కాంతారావు, శ్రీరాముల సువర్ణ,అన్వారి బేగం హుస్సేన్, కో ఆప్షన్ సోహెల్,వనీత,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాజీ రెడ్డి,రాణి సాయికుమార్, ఉదయ శ్రీ లింగం గౌడ్,మండల పార్టీ మహిళా అధ్యక్షులు స్పందన,కో ఆప్షన్ సభ్యులు ముఖీద్,మండల పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు నాగరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు మోర రామ్మూర్తి, మండల ఉప అధ్యక్షులు కిషన్ రావు,మైనార్టీ సెల్ చాంద్ పాషా, కౌన్సిలర్లు, ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చిన బిజెపిని ఓడిద్దాం

**సూర్య- కోరుట్ల**

కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకు వచ్చిన బిజెపి పార్టీని వచ్చే పార్లమె ంటు ఎన్నికల్లో ఓడిద్దామని వామ పక్ష నాయకులు పిలుపుని చ్చారు. శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 14 ఆదివారం రాష్ట్ర సదస్సు పిలుపుమేరకు ఉదయం 10 గంటలకు సి ప్రభాకర్ భవన్లో జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు. భారత ప్రజలకు శాంతి భద్రత రాజ్యాంగం రక్షణగా ఉందని రాజ్యాంగాన్ని రద్దుకు బిజెపి ,ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నదని ప్రజా సమస్యల సదస్సును నిర్వహించి బిజెపినిపార్లమెంటు ఎన్నికల్లో ఓడించి ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యవక్తులుగా సిపిఎం నాయకులు మహమ్మద్ అబ్బాస్ ,ఎండి యూసుఫ్ ,సిపిఐ రాష్ట్ర నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలోచెన్న విశ్వనాథం, సుపారి రాములు, గుగులోతు తిరుపతి ,చింత భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత గూటికి చేరిన కొయ్యడ శ్రీదేవి, కమలాకర్లు

**సూర్య, హుజురాబాద్.**



హుజురాబాద్ పట్టణంనకు చెందిన కొయ్యడ కమలాకర్ గౌడ్, కోయడ శ్రీదేవి లు శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో తిరిగి బి అర్.ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న కొందరి ప్రోద్బలం మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగిందని.. మా రాజకీయ జీవితం మొత్తం బి అర్ ఎస్ పార్టీలోనే కొనసాగుతామని వారు తెలిపారు.

---

## కొడిమ్యాల మండలం లో బీఆర్ఎస్ కు భారీ షాక్?

### – పార్టీ మారనున్న కీలక నేత? – అయన వెళ్ళేది కాంగ్రెస్ లోకా?లిబిజెపి లోకా?

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. బీఆర్ ఎస్ పార్టి అధికారం లో ఉన్న పది సంవత్సరాలలో మండలం లో ఎదురు లేకుండా బలంగ ఉన్నది. వరుసగా రెండు సార్లు ఎంపిపి, జడ్పీటీసీ లను కైవసం చేసుకోవడమే కాకుండా మండలం లోని మెజారిటీ గ్రామాలలో సర్పంచ్ లను గెలుచుకుంది. గత శాసన సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం లో బీఆర్ఎస్ పార్టి ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారం ను చేపట్టింది. అంతే కాకుండా చొప్పదండి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం భారీ మెజారిటీతో గెలుపొందారు. కొడిమ్యాల మండలం లో కాంగ్రెస్ పార్టీ కి భారీ మెజారిటీ వచ్చింది. దీంతో మండలం లోని రాజకీయాలు ఒక్కసారిగా రసవత్త్రరంగా మారుతూ పూర్తిగా రాజకీయా సమీకరణాలు మారుతున్నాయి.దీంతో మండలం లో కీలక పదవి లో ఉన్న నాయకులు డైలామాలో పడ్డారు. ఇక బీఆర్ఎస్ పార్టి లొ ఉంటే భవిష్యత్ ఉండదు అనే ఆందోలన తొ భవిష్యత్ రాజకీయం పై మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పటికే తన వర్గ నాయకులతో పార్టి కార్యకర్తలతో చర్చలు జరుపుతున్నారు.మండలం లోని పలు గ్రామాలు తిరుగుతు ప్రత్యేక రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని మా పై చాలా ఒత్తిళ్లు ఉన్నాయి అని పార్టి లో ఉన్న ఒక కీలక నేత తొ పోసగడం లేదు అని వారు మమ్మల్ని అనుమానిస్తూ అవమానిస్తున్నారు. అని ఇక పార్టి మారడం తప్పనిసరి అని తేల్చిచెప్పారు. ఏ పార్టీ లోకి వెళ్ళేది త్వరలోనే చెబుతాం మా మీద అభిమానం ఉన్న అనుచరులు,కార్యకర్తలు మాతో కలిసి వచ్చే వారు రావాలని మాతో కలిసి వచ్చే వారి రాజకీయ భవిష్యత్ గురించి మా భాధ్యత మా మీద నమ్మకం తొ మాతో కలిసి రావాలని అని తన అనుచరులకు కార్యకర్తలకు తేల్చిచెప్పారు. అని బహిరంగ రహస్యం. దీంతో మండలం లో ఒక్కసారిగా రాజకీయ వేడి మొదలైంది.పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండలం లోని కీలకమైన నాయకులు బీఆర్ఎస్ పార్టి కి రాజీనామ చేసి వదిలి వెళ్ళడం ఖాయం అయినప్పటికీ వారు ఏ పార్టి లోకి వెళ్తారు అనేది చర్చనీయాంశం గా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పెద్దలతొ చర్చలు జరుపుతున్నారు అని ఆ చర్చలు కూడా పూర్తిగా సక్సెస్ అయ్యాయి అని పార్టి లో కూడా సముచితమైన గౌరవం లభిస్తుంది అని హామీ ఇచ్చినట్లు వారి అనుచరులు చర్చించుకుంటున్నారు. మరో పక్క బిజెపి పార్టీ లోకి వెళ్ళటానికి కూడా కొంత మంది అనుచరులు కార్యకర్తలు అభిమానులు ఒత్తిడి చేస్తు న్నట్లు వినపడుతుంది. ఇప్పటికే బిజెపి పార్టీ పెద్దలతొ రహస్యంగా మంతనాలు జరుపుతున్నారు అని మండలం లో జోరుగా చర్చ జరుగుతోంది. బిజెపి పార్టీ పూర్తి స్థాయిలో గౌరవం ఇచ్చి మంచి రాజకీయ అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చినట్లు తెలుస్తోం ది. దీంతో మండలం లోని కీలకమైన పదవి లో ఉన్న నాయకులు పార్టి మారడం ఖాయం అయినప్పటికీ వారు ఏ పార్టి లోకి వెళ్తారు అనేది చర్చనీయాంశం గా మారింది. రెండు జాతీయ పార్టీల నుండి ఆహ్వానాలు ఉన్నాయి




అని ఏ పార్టి లోకి వెళ్తే తన రాజకీయ భవిష్యత్ బాగుంటుంది అని మంతనాలు జరుపుతు తన రాజకీయ అనుచరులు కార్యకర్త లతొటి చర్చిస్తున్నారు. కొంత మంది అనుచరులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్తే రాజకీయ భవిష్యత్ బాగుంటుంది. మరి కొంత మంది అనుచరులు కార్యకర్తలు బిజెపి పార్టీ అయితేనే బెటర్ అని అందరి రాజకీయ భవిష్యత్ బాగుంటుంది అని పార్టి మారాలనే ఆలోచన తొ ఉన్న మండలం లోని కీలకమైన పదవి లో ఉన్న నాయకుని దృష్టికి తీసుకొస్తు న్నట్లు కొంత మంది అనుచరులు కార్య కర్తలు చర్చించుకుంటున్నారు. మండలం లో బీఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్ తగలనుందా మండలం లోని కీలకమైన పదవి లో ఉన్న నాయకులు బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామ చేసి పార్టీ మారడం ఖాయమేనా నిజంగా వారు మారితే ఏ పార్టీలోకి వెళ్తారు మండలం లోని పలు గ్రామాల నుండి ఎవరెవరు పార్టీ మారుతారు అని మండలంలోని ప్రతి గ్రామంలో జోరుగా చర్చ జరుగుతోంది. దీనికి రానున్న మరి కొద్ది రోజులలో స్పష్టత రానుంది. రానున్న రోజులలో మండలం లోని రాజకీయా సమీకరణాలలొ పెను మార్పులు వచ్చి రసవత్తరంగా మారనున్నాయి. అని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.